# పరాశర స్మృతి

## (కలియుగ ధర్మశాస్త్రము)

తెలుగు తాత్పర్యంతో




తాత్పర్య రచన

**డా॥ వేల్లంతిఘుర్ లక్ష్మీనరసింహాచార్యులు**

విశ్రాంత ఆంధ్రోపన్యాసకులు



**గాయత్రీ ప్రచురణలు**

హైదరాబాద్ - 10.

# పరాశర స్మృతి

(కలియుగ ధర్మశాస్త్రము)

తెలుగు తాత్పర్యంతో


తాత్పర్య రచన

**డా॥ నల్లంతిగళ్ లక్ష్మీ నరసింహాచార్య**

విశ్రాంత ఆంధ్రోపన్యాసకులు



**గాయత్రీ ప్రచురణలు**

హైదరాబాద్–500010

# పరాశర స్మృతి

**పరాశర స్మృతి** తెలుగు తాత్పర్యంతో
**డా. యన్. యల్. నరసింహాచార్య**
ప్రథమ ముద్రణ ః 2005
చతుర్థ ముద్రణ ః 2012
వెల ః **రూ.150 మాత్రమే**

**ప్రతులకు ః**
**శ్రీమతి యన్. రంగనాయకమ్మ గారు,**
7-1-110, రెడ్డి ఎన్‌క్లేవ్,
దేవుని అల్వాల, హైదరాబాద్, 500010,
సెల్ః 9247355355, 9704168678
**ముద్రణ ః**
**దీప్తి టెక్నికలర్ ప్రింటర్స్,**
గాంధీ నగర్, హైదరాబాద్,
సెల్ ః 9949703224
**డి.టి.పిః**
**డా. యన్. యల్ యన్. ఆచార్య**
దేవుని అల్వాల, హైదరాబాద్-10

(ప్రథమ ముద్రణ)

## ముందుమాట

**శ్రీః**

సంస్కృత వాఙ్మయం విజ్ఞాన రత్నాకరం. భారతీయ భాషలు ముఖ్యంగా తెలుగు భాష సంస్కృత వాఙ్మయానువాదంతో నిండియున్నది. తెలుగుసాహిత్యం భారతానువాదంతో ప్రారంభమైంది. సాహిత్యమొక్కటే కాదు గణితాది శాస్త్రాలు సంస్కృతంనుండే అనువదింపబడ్డాయి. తెలుగు వ్యాకరణం, ఛందస్సు, అలంకార శాస్త్రం మొదలైనవన్నీ సంస్కృతం నుండియే అనువదింపబడ్డాయి.

నేను తెలుగు వాడినే యైనా సంస్కృత సాహిత్యంతో తెలుగు సాహిత్యం సమానమని చెప్పుటకు సాహసింపను. అది సత్యదూరము.

సంస్కృత భాషలో వేదం అతిప్రాచీన వాఙ్మయమే కాక భారతీయు లందరికది ప్రామాణికం కూడా. వేదంయొక్క తరువాతి స్థానం వేదాంగాలది. అట్టి వేదాంగాలలో ఇతర భాషలలోనికి చాలా తక్కువగా అనువదింపబడ్డ వేదాంగం కల్పం.

కల్పంలో శ్రౌతసూత్రాలు, గృహ్య సూత్రాలు, ధర్మ సూత్రాలు అనే మూడు ముఖ్యశాఖలుంటాయి.వేదాలయొక్క పరంపరాధ్యయనంలో పెక్కు శాఖలేర్పడ్డాయి. ఋగ్వేదంయొక్క ఒక శాఖ ఆశ్వలాయన ఋషి ప్రాధాన్యాన్ని అంగీకరిస్తుంది. యజుర్వేదంయొక్క ఒక శాఖ యాజ్ఞ వల్క్యుని ప్రాధాన్యాన్ని అంగీకరిస్తే మరియొక శాఖ ఆపస్తంబ మహర్షి ప్రాధాన్యాన్ని అంగీకరించును. ఆపస్తంబ మహర్షి పై సూత్రాలతో పాటు శుల్బ సూత్రాన్ని కూడ రచించినాడు.

కల్పానికి చెందిన ఈ మూడు సూత్ర గ్రంథాలలో ధర్మ సూత్ర గ్రంథాలకే ఎక్కువ ప్రాధాన్యం కలదు. మనువు రచించిన సూత్రగ్రంథం నేటికీ మనకు ఉపలభ్యం కాలేదు. కాని శ్లోకాత్మక రచనయైన మను స్మృతి మాత్రం జగత్ ప్రసిద్ధం. మనువు ధర్మశాస్త్ర కర్తలలో మొదటి వాడని చెప్పుదురు. అట్లే వర్ణాశ్రమ ధర్మాన్ని అంగీకరింపని సంప్రదాయ వ్యతిరేకుల దృష్టిలో అతని నింద కూడా ఎక్కువ ప్రచారంలోనే ఉంది. వర్ణాశ్రమ

ధర్మాన్ని తొలగిస్తే హిందువుల ప్రత్యేకతయే పోవును. ఎక్కువ, తక్కువ, సమానత, అనే భావన ఊబిలో చిక్కుకొన్నందువల్ల ఈ దుర్గతి మనకు సంభవించింది.

మనువు తన ధర్మశాస్త్రంలో ఒక మాట చెప్పినాడు. అది వర్ణాశ్రమ ధర్మ పరాఙ్ముఖులకు నచ్చక పోవచ్చును. మనుస్మృతిలో అ.2 శ్లో.20లో

**ఏతద్దేశ ప్రసూతస్య సకాశాదగ్రజన్మనః ।**
**స్వం స్వం చరిత్రం శిక్షేరన్ పృథివ్యాం సర్వమానవాః ॥**

(ఈ దేశంలో పుట్టిన అగ్రజన్ముని(అన్నవంటి బ్రాహ్మణుని)నుండి భూతల వాసులందరు తమ తమ చరిత్రము(నడవడిక) నేర్చుకొనవలెను.)

బహుకాలము ఇతరులవద్ద బానిసలుగా బ్రతికి బానిసభావములను శరీరమున జీర్ణించుకొన్న మనవారే ఈ మాటను తల ఎత్తుకొని చెప్పుకొన లేకపోవుచున్నారు. అది మన దురదృష్టం.

గౌతమ మహర్షి ధర్మసూత్రగంథాలు రచించినాడు. బోధాయనుడు, భరద్వాజుడు, లౌగాక్షి మొదలైనవారు కూడా ధర్మసూత్ర గ్రంథాలను రచించినారు.అనగా ధర్మవిషయాలను అతిసంక్షేపంగా సూత్రముల రూపంలో చెప్పినారు.

కాని పరాశర మహర్షి మనువు వలె శ్లోకాలలోనే ధర్మశాస్త్రాన్ని రచించినాడు. "కలౌ పారాశరస్మృతిః" అనే నానుడి చాలా ప్రసిద్ధం.

అంటే మనువు, ఆపస్తంబ మహర్షి మెదలైనవారి గ్రంథాలలో ఉన్న ధర్మవిషయాలు కలియుగానికి వర్తింపవని అర్థం కాదు. ఆధునిక హిందూ చట్టంలో మనువుకు తగిన ప్రాధాన్యమిచ్చి అందలి విషయాలనెన్నో ఉదహరించారు.

నేడు మనకు లభిస్తూన్న పరాశర స్మృతిని పరిశీలిస్తే ఈ గ్రంథకర్తకు ముందు మరొక పరాశరుడున్నాడని అనిపిస్తుంది. ధర్మశాస్త్రగ్రంథాలలో వృద్ధ పరాశరుడు కనిపిస్తాడు. ఆ పరాశరుడు ఈ గ్రంథంలో కన్పిస్తున్న ఇంకొక పరాశరుడేమో తెలియదు.

భారతీయుల ధర్మశాస్త్ర విషయ పరిజ్ఞానానికై బ్రాహ్మణుల ముఖము చూడవలసి వస్తుంది.అనగా వారివల్ల ధర్మాలన్నీ మనం సులభంగా

తెలిసికొన గలుగుతున్నాము. అట్టి బ్రాహ్మణులే భారతీయ ధర్మాన్ని తర తరాలనుండి నేటి వరకు కాపాడుతున్నారు. ఎట్లంటే కొంతవరకు అధ్యయనం, అధ్యాపనాలవల్ల, అతడు అనుష్ఠిస్తున్న ధర్మకర్మలద్వారా చాలవరకు ధర్మవిషయాలు తెలిసికొన గలుగుతున్నాము. అందువల్లనే అతడు ఆచార్యుడైనాడు.

లిపిలేని కాలానికి చెందిన వేదవాఙ్మయం నేటికీ బతికి ఉండుట బ్రాహ్మణుల చలువవల్లే అని చెప్పక తప్పదు. గృహ్యసూత్రాలలో బ్రాహ్మణులు అనుష్ఠించాల్సిన గృహ్యకర్మలగురించే అధికంగా ప్రస్తావింపబడింది. బ్రాహ్మణులు షట్కర్మ నిరతులు.

**షట్కార్మాభిరతో నిత్యం దేవతాతిథి పూజకః ।**
**హుతశేషం తు భుంజానో బ్రాహ్మణో నావసీదతి॥** పరా.స్మృ-1-38

షట్కర్మలు అవశ్యకర్తవ్యాలుగా వారు భావించినారు. అట్టి షట్కర్మలు రెండు విధాలు. మనుస్మృతి10-75లో చెప్పినట్లు

**అధ్యాపనం చాధ్యయనం యజనం యాజనం తథా ।**
**దానం ప్రతిగ్రహశ్చైవ షట్కర్మాణ్యగ్రజన్మనః ॥**

అనగా వేదాధ్యయనం, వేదాధ్యాపనం, యజనం, యాజనం, దానమిచ్చుట, స్వీకరించుట అనేవి ఒక విధము. మరియొక విధము.

**సంధ్యా స్నానం జపో హోమో దేవతానాం చ పూజనమ్ ।**
**ఆతిథ్యం వైశ్వదేవం చ షట్కర్మాణి దినే దినే ॥** పరా. స్మృ. 1-39

సంధ్యాకాల స్నానం, జపం, హోమం, దేవతా పూజ, అతిథిపూజ, వైశ్వదేవం అనేవి రెండవ తెగకు చెందినవి.

ఈ ఆరు కర్మలు ప్రధాన షట్కర్మలు. మొదట పేర్కొనబడ్డ అధ్యయ నాదులు బ్రాహ్మణులందరకు ప్రధానమైనవి. మిగిలినవి బ్రాహ్మణుల బ్రతుకుదెరువునకు సంబంధించినవి. షట్కర్మనిరతులు సర్వత్ర సర్వదా గౌరవ ప్రతిష్ఠలనందు కొనుచున్నారు. ఇది అందరికీ అనుభవ సిద్ధమే.

సంస్కృత గ్రంథాలను యథాతథంగా తెలుగులో ముద్రిస్తే తెలుగు వారికి పెద్ద లాభముండదు. తెలుగు లిపిలో ముద్రింపబడ్డ రామాయణ, భాగవతాదులు పారాయణానికి మాత్రం ఉపయోగిస్తాయి. లేక సంస్కృత

పండితులకు మాత్రం ఉపయోగిస్తాయి. కాని తెలుగువారికందరికి ఉపయోగింపవు. సంస్కృత గ్రంథాలు తెలుగువారికి ఉపయోగపడ వలెనంటే ఆ సద్గ్రంథాల లోని విషయం అందుబాటులోకి రావలెను. అందులకై వాటిని తెలుగు భాషలోకి అనువదింపక తప్పదు.

అనువాదం పండితైక సాధ్యం. విషయ లోపం లేకుండా, అందరికీ అర్థమయ్యేటట్లు, ఉండాలి. మిత్రులైన శ్రీమాన్ లక్ష్మీనరసింహాచార్యులు అట్టి పండితులు. తాము చేపట్టిన ధర్మగ్రంథాలను సమర్థంగా అనువదించినారు. అట్లే ముద్రణ భారాన్ని కూడా ఎన్నో కష్ట నష్టాలకోర్చి చేపట్టినారు.

ప్రస్తుతం "కలౌ పారాశరస్మృతిః" అని ప్రశంసింపబడ్డ పరాశరస్మృతి అనువదింపబడి ప్రకటింపబడుచున్నది. ఈ సత్కార్యాన్ని సామాన్య పౌరోహిత్య వృత్తిలో ఉన్నా మిక్కిలి ఉదారబుద్ధితో తమ తలి దండ్రులపేర అచ్చువేయుటకై సంకల్పించిన ధన్యులు బ్ర.శ్రీ. భాగవతుల మారుతి శర్మగారు,మరియు వారి సోదరులు. వారికి నా అభినందనలు.

దేవతాపూజలలో శివ విష్ణ్వాది దేవతల పూజలు చాలా ప్రసిద్ధమైనవి. ఏ దేవతయైనాశక్తివంతుడైనప్పుడే అతని పూజ తగిన ఫలితాన్ని ఇస్తుంది.

**"పరా"** శబ్దం ఆ శక్తిని చెప్పు పదాలలో ముఖ్యమైంది. ఆ దేవియొక్క చేతిలో ఉండేది శరము. అట్టి పరాశక్తియొక్క చేతిలోని శరం వలె అనువాదకుడు మున్ముందుకు సాగిపోవుచున్నాడు. పరాశర మహర్షి ఎక్కడైనను తనను ఆ పరాశక్తియొక్క శరముని చెప్పుకొన్నట్లు తెలియదు కాని ఆ పరాశక్తి చేతనున్న శరము భక్తగణానికి పూవు వంటిది. పూవు వంటి మనస్తత్వం కల నా మిత్రుడు ఇట్టి పవిత్ర కార్యాన్ని కర్తవ్యం వలె నిర్వహించుచున్నాడు.

నా మిత్రుని కృషిని సర్వథా అభినందించుచు వారిట్టి సత్కృషిని ఇంకా ఇంకా చేయుటకై తగిన ఆయురారోగ్య భాగ్యాలను ఆ పరాశక్తి సర్వదా అనుగ్రహించాలని మనసారా కోరుచున్నాను.

-8- 05 **దోర్బల విశ్వనాథ శర్మ**

రామాయం పేట

**శ్రీ యాదగిరి లక్ష్మీ నృసింహ స్వామినే నమః**

# పరాశర స్మృతి

## విషయ సూచిక

### 1 వ అధ్యాయము


| | | |
|---|---|---|
| 1.మునులందరు పరాశరుని ధర్మము గురించి అడుగుట | 11 | 3 |
| 2. వేదములు అపౌరుషేయములు | 21 | 4 |
| 3.యుగధర్మములు | 22 | 4 |
| 4. యుగభేదం తెలియక బ్రాహ్మణుని నిందింపరాదు | 33 | 6 |
| 5. బ్రాహ్మణుని విధులు | 38 | 7 |
| 6. స్నాన సంధ్యాది షట్కర్మలు | 39 | 8 |
| 7. అతిథి, అతిథి సత్కారము | 40 | 8 |
| 8. అతిథియొక్క కుల గోత్రాదులనడుగరాదు | 48 | 9 |
| 9. అపూర్వమైన వ్యక్తులు | 49 | 9 |
| 10. సన్యాసికి, బ్రహ్మచారికి భిక్ష పెట్టవలెను | 51 | 10 |
| 11. వైశ్వదేవాన్ని ఆచరింపనిచో | 55 | 10 |
| 12. భోజనము చేయకూడని పద్ధతి | 59 | 11 |
| 13. బ్రాహ్మణుడు తన కులధర్మాన్ని ఆచరింపనిచో | 65 | 12 |


### 2వ అధ్యాయము


| | | |
|---|---|---|
| 14. వ్యవసాయంలో ఉపయోగింపకూడని ఎద్దులు | 3 | 14 |
| 15. రెండు, నాలుగు, ఆరు, ఎనిమిది ఎద్దులతో దున్నుట | 9 | 15 |
| 16. సమానంగా పాపాలు చేయువారు | 12 | 16 |
| 17. కర్షకుని పాపాలు తొలగు పద్ధతి | 15 | 17 |
| 18. రాజు మొదలైనవారికి ఇవ్వవలసిన భాగములు | 17 | 17 |


### 3వ అధ్యాయము


| | | |
|---|---|---|
| 19 జన్మ సూతక శుద్ధి | 1 | 18 |
| 20. మరణసూతక శుద్ధి | 4 | 18 |
| 21. సూతకార్హులు | 8 | 19 |
| 22 దేశాంతరగతుడు, బాలుడు, సన్యాసి మరణిస్తే | 11 | 20 |

# పరాశర స్మృతి


| | | |
|---|---|---|
| 23. చనిపోయిన దినం తెలియనప్పుడు | 13 | 20 |
| 24. అగ్ని సంస్కారము లేనివారు | 15 | 20 |
| 25గర్భస్రావమున సూతకము | 16 | 20 |
| 26.బాలుడు చనిపోతే | 18. | 21 |
| 27. వెంటనే శుద్ధిపొందువారు | 20 | 21 |
| 28. తండ్రికి జన్మసూతకం లేదు | 25 | 22 |
| 29. వివాహాదులు నిశ్చయించుకొన్న తరువాత మరణిస్తే | 29 | 23 |
| 30. సూతకం మధ్య తిరిగి సూతకం సంభవిస్తే | 30 | 23 |
| 31. ఏకరాత్రాశౌచము | 31 | 23 |
| 32. అనాథశవాన్ని మోసినప్పుడు, వెంట పోయినప్పుడు | 41 | 25 |
| **4వ అధ్యాయము** | | |
| 33. ఆత్మహత్య చేసికొన్నచో | 1 | 26 |
| 34. తప్తకృచ్ఛ్ర ప్రాయశ్చిత్తం | 7 | 27 |
| 35. పతితులతో కలసి తిరిగితే | 9 | 28 |
| 36. ఋతుస్నాతా గమనం | 14 | 29 |
| 37. భర్త ఉండగా ఉపవాసం చేయరాదు | 17 | 29 |
| 38. పెద్దవారికంటె ముందు వివాహం చేసికొనరాదు | 25 | 31 |
| 39. పునర్వివాహము | 30 | 31 |
| **5వ ఆధ్యాయము** | | |
| 40. ఆహితాగ్నిని చంపినచో | 10 | 34 |
| 41. విదేశాల్లో చనిపోయిన ఆహితాగ్నిశవం లభించనిచో | 13 | 34 |
| **6వ అధ్యాయము** | | |
| 42. పక్షులు మొదలైనవానిని చంపినచో | 2 | 36 |
| 43. మానవుని చంపినచో | 16 | 39 |
| 44. ద్రవ్యశుద్ధి | 27 | 40 |
| 46. దుర్బలునిపై దయ చూపాలి | 43 | 43 |
| 47. భోజనము చేయవలసిన పద్ధతి | 53 | 45 |

## 7వ అధ్యాయము


| | | |
|---|---|---|
| 48. పాత్రలను శుద్ధి చేయుట | 1 | 47 |
| 49. గౌరి, రోహిణి, కన్య | 6 | 47 |
| 50. రజస్వలా శుద్ధి | 17 | 49 |
| 51. ఆతురస్నానము | 21 | 50 |
| 52. కంచుపాత్రల శుద్ధి | 24 | 50 |
| 53. ఇనుపవస్తువులు మొదలైనవాని శుద్ధి | 27 | 51 |
| 54. పట్టువస్త్రముల శుద్ధి | 29 | 51 |
| 55. పరుపు మొదలైనవాని శుద్ధి | 31 | 52 |
| 56. కుడిచెవియందు దేవతలు, పుణ్యతీర్థములు | 38 | 53 |
| 57. దేహరక్షణ తరువాతనే ధర్మాచరణ | 40 | 53 |


## 8వ అధ్యాయము


| | | |
|---|---|---|
| 58. చేసిన పాపాన్ని పెద్దలకు చెప్పాలి | 2 | 54 |
| 59. ధర్మ పరిషత్తు | 12 | 56 |
| 60. పరిషత్తు సభ్యుల యోగ్యతలు | 15 | 56 |
| 61. యోగ్యత లేనివారు తీర్పు చెప్తే | 28 | 58 |
| 62. రాజులేక పరిషత్తు ప్రత్యేకంగా తీర్పు చెప్పరాదు | 36 | 60 |
| 63. కృచ్ఛ్ర ప్రాజాపత్యము | 45 | 61 |


## 9వ అధ్యాయము


| | | |
|---|---|---|
| 64. గోహత్యా ప్రాయశ్చిత్తము | 3 | 63 |
| 65. దండ ప్రమాణము | 9 | 64 |
| 66. పశువైద్యులు | 44 | 70 |
| 67. అనేకులు ఆవును చంపితే | 48 | 71 |
| 68. పాపమంతా వెంద్రుకలలోనే ఉంటుంది | 54 | 72 |
| 69. స్త్రీలకు, కన్యలకు, తల అంతా కొరగరాదు | 55 | 72 |


## 10వ అధ్యాయము


| | | |
|---|---|---|
| 70. చాంద్రాయణ వ్రతము | 2 | 73 |
| 71. భార్య సురను తాగితే | 26 | 77 |

## పరాశర స్మృతి


| | | |
|---|---|---|
| 72. కృచ్ఛ్ర ప్రాయశ్చిత్తం | 28 | 78 |
| **11వ అధ్యాయము** | | |
| 73. కలసి భోజనం చేస్తున్నప్పుడు మధ్యలో లేస్తే | 7 | 81 |
| 74. తినకూడని పదార్థాలు | 9 | 81 |
| 75. శూద్రుని పాత్రలో తినతగనివి | 13 | 82 |
| 76. శూద్రుని ఇంటిలో తినవలసి వస్తే | 20 | 83 |
| 77. శూద్రులు ప్రాయశ్చిత్తోపవాసం చేయరాదు | 27 | 84 |
| 78. పంచగవ్యాలు | 28 | 85 |
| 79. తాగుతున్న నీరు జలపాత్రలో పడితే | 39 | 87 |
| 80. పరపాక నివృత్తుడు | 46 | 88 |
| 81. పరపాక ప్రవృత్తుడు | 47 | 88 |
| 82. అపచుడు | 48 | 88 |
| 83. అతికృచ్ఛ్రము | 53 | 89 |
| **12వ అధ్యాయము** | | |
| 84. పంచ స్నానాలు | 9 | 91 |
| 85. స్నానం చేయగానే కట్టుకొన్న వస్త్రాన్ని పిండరాదు | 13 | 91 |
| 86.నీటిలో ఉండి ఆచమనము చేయరాదు | 17 | 92 |
| 87. రెండవ ఆచమనము చేయవలసిన సమయాలు | 18 | 92 |
| 88. కుడిచెవిని స్పృశించుట | 19 | 92 |
| 89. రాత్రిస్నానము చేయరాదు | 20 | 97 |
| 90 బ్రాహ్మణుడు వేదభాగాన్నైనా చదవాలి | 30 | 94 |
| 91. భోజనము చేయు పద్ధతి | 37 | 95 |
| 92. న్యాయోపార్జిత ధనంతో జీవించాలి | 43 | 96 |
| 93. దానమీయ తగినవాడు | 48 | 97 |
| 94. పశువులవలె నోటితో తాగరాదు | 53 | 98 |
| 95. దురాచారుని ఇంట తినరాదు | 57 | 99 |
| 96. ప్రాయశ్చిత్తములు | 61 | 99 |


**శ్రీ హయవదనాయ నమః**

# పరాశర స్మృతి

## ప్రథమో௨ధ్యాయః

మొదటి అధ్యాయము

**అథాతో హిమశైలాగ్రే దేవదారు వనాలయే ।**
**వ్యాసమేకాగ్రమాసీనమ్ అపృచ్ఛన్ ఋషయః పురా ॥ 1**

వేదవ్యాస మహర్షి ఒకనాడు దేవదారు వృక్షాలతో ఉన్న హిమవత్పర్వతంపై తపస్సు చేసికొంటూ ఏకాగ్రచిత్తంతో భగవంతుని ధ్యానిస్తూ ఉన్నాడు. అప్పుడు ఆ ప్రాంతమందున్న ఋషులంతా అక్కడకు వచ్చి ఆ మహర్షిని ఇట్లు ప్రశ్నించినారు.

**మానుషాణాం హితం ధర్మం వర్తమానే కలౌ యుగే ।**
**శౌచాచారం యథావచ్చ వద సత్యవతీసుత ॥ 2**

సత్యవతీపుత్రుడవైన మహర్షీ! ఈ కలియుగంలో మానవులు అనుష్ఠించాల్సిన ధర్మాన్ని శౌచాచారాలనన్నిటిని మాకు వివరంగా తెల్పుమని ప్రార్థించినారు.

**తచ్ఛ్రుత్వా ఋషివాక్యం తు సశిష్యో௨గ్న్యర్కసన్నిభః ।**
**ప్రత్యువాచ మహాతేజాః శ్రుతి స్మృతి విశారదః ॥ 3**

వేదవ్యాస మహర్షి అగ్ని సూర్యులవలె గొప్ప తేజస్సంపన్నుడు. ఆ మహర్షికి సమస్త వేదాలు, సమస్త ధర్మశాస్త్రాలు కరతలామలకములు. ఆ మహర్షి శిష్యులైన జైమిని వైశంపాయనుడు మొదలైనవారంతా అక్కడనే ఉన్నారు. ఆ సమయంలో మహర్షులంతా అక్కడకు వచ్చి, తనను కలియుగ ధర్మాలను తెల్పుమని అన్నందువల్ల అతడు సంతోషంతో ఇట్లు పలికినాడు.

**న చాహం సర్వతత్వజ్ఞః కథం ధర్మం వదామ్యహమ్ ।**
**అస్మత్పితైవ ప్రష్టవ్యః ఇతి వ్యాసస్తదా௨బ్రవీత్ ॥ 4**

మహర్షులారా! మీరనుకున్నట్లు ధర్మతత్వం సంపూర్ణంగా నాకు తెలియదు. అందువల్ల మీకు కలియుగంలో మానవులనుష్ఠించాల్సిన ధర్మాలను చక్కగా చెప్పజాలను. కావున ఈ విషయాన్ని సర్వజ్ఞుడైన మాతండ్రిగారినే అడుగుట సమంజసమని ఆ మహర్షి పలికినాడు.

**తతస్త ఋషయస్సర్వే ధర్మతత్వార్థ కాంక్షిణః ।**
**ఋషిం వ్యాసం పురస్కృత్య గతా బదరికాశ్రమమ్ ॥ 5**

అందువల్ల ఋషులంతా కలసి ధర్మతత్వాన్ని తెలిసికొనవలెనని వేదవ్యాసుని వెంట బదరికాశ్రమంలో ఉన్న పరాశర మహర్షి దగ్గరకు పోయినారు.

**నానాపుష్ప సమాకీర్ణం ఫలపుష్పైరలంకృతమ్ ।**
**నదీప్రస్రవణోపేతం పుణ్యతీర్థోపశోభితమ్ ॥ 6**
**మృగపక్షినినాదాఢ్యం దేవతాయతనావృతమ్ ।**
**యక్షగంధర్వసిద్ధైశ్చ నృత్యగీతైరలంకృతమ్ ॥ 7**

బదరికావనంలో ఉన్న పరాశరమహర్షి ఆశ్రమంలో వివిధాలైన పుష్పలతలు ఉన్నాయి.అచ్చటి చెట్లకు అనేకవిధాలైన పండ్లు,పువ్వులున్నాయి. ఆ ఆశ్రమ సమీపంలో చాలా నదులు, వాగులూ ప్రవహిస్తున్నాయి. అనేకపుణ్య తీర్థాలు దానిసమీపంలో ఉన్నాయి. ఇంకా అక్కడ దేవాలయాలెన్నోఉన్నాయి.అచ్చట మృగాలు, పక్షులు మనోహరంగా అల్లరిచేస్తూ ఉన్నాయి. మిక్కిలి ప్రశాంతము, పరమరమణీయమైన ఆఆశ్రమ ప్రాంతంలో ఆకాశంలో యక్షులు, గంధర్వులు, సిద్ధులు విహరిస్తూ పాటలు పాడుతూ, నృత్యం చేస్తూ ఉంటారు.

**తస్మిన్ ఋషిసభామధ్యే శక్తిపుత్రం పరాశరమ్ ।**
**సుఖాసీనం మహాతేజోమునిముఖ్యగణావృతమ్ ॥ 8**
**కృతాంజలిపుటో భూత్వా వ్యాసస్తు ఋషిభిస్సహ ।**
**ప్రదక్షిణాభివాదైశ్చ స్తుతిభిస్సమపూజయత్ ॥ 9**

శక్తి మహర్షి పుత్రుడైన పరాశరమహర్షి తన ఆశ్రమంలో సుఖంగా కూర్చొనిఉన్నాడు. ఆ మహర్షి చుట్టూ మహాతేజస్సంపన్నులైన మహర్షులు న్నారు. అట్టి మహర్షుల సభలో ఉన్న పరాశర మహర్షిని వేదవ్యాసుడు, తన వెంట ఉన్న మహర్షులందరితో కలసి ప్రదక్షిణ పూర్వకంగా నమస్కారం చేసినాడు. అట్లే అనేకవిధాలుగా స్తుతిస్తూ గౌరవించినాడు.

**అథ సంతుష్ట హృదయః పరాశర మహామునిః ।**
**ఆహ సుస్వాగతం బ్రూహీత్యాసీనో మునిపుంగవః ॥ 10**

తన పుత్రుడైన వేదవ్యాసుడు, ఇతరమహర్షులు తనను గౌరవించి నందువల్ల ఆ మహర్షికి చాలా సంతోషం కలిగింది. అందువల్ల వారికందరకు స్వాగతవచనాలు పలుకుతూ వారి కుశలాన్ని అడిగినాడు. తరువాత వారి రాకకు గల కారణాన్ని తెలుపుమని వారిని అడిగినాడు.

**కుశలం సమ్యగిత్యుక్త్వా వ్యాసః పృచ్ఛత్యనంతరమ్ ।**
**యది జానాసి మే భక్తిం స్నేహాద్వా భక్తవత్సల ॥** 11
**ధర్మం కథయ మే తాత అనుగ్రాహ్యో హ్యహం తవ ।**
**శ్రుతా మే మానవా ధర్మాః వాసిష్ఠాః కాశ్యపాస్తథా ॥** 12
**గార్గీయా గౌతమీయాశ్చ తథా చౌశనసాః స్మతాః ।**
**అత్రేర్విష్ణోశ్చ సంవర్తాత్ దక్షాదంగిరసస్తథా ॥** 13
**శాతాతపాచ్చ హరితాత్ యాజ్ఞవల్క్యాత్తథైవ చ ।**
**ఆపస్తంబకృతా ధర్మాః శంఖస్య లిఖితస్య చ ॥** 14
**కాత్యాయనకృతాశ్చైవ తథా ప్రాచేతసాన్మునేః ।**
**శ్రుతా హ్యేతే భవత్ప్రోక్తాః శ్రౌతార్థా మే న విస్మృతాః ॥** 15

తండ్రీ! మీ అనుగ్రహంవల్ల మేమంతా కుశలంగా ఉన్నాము. భక్త వత్సలా! నాకు మీపై ఉన్న భక్తివల్ల లేక మీకు నాపై ఉన్న ప్రేమవల్ల మాకు ధర్మాల గురించి వివరించండి. మీవల్ల నేను ఇంతకు ముందే మానవ ధర్మ శాస్త్రాన్ని, వసిష్ఠధర్మ శాస్త్రాన్ని, కాశ్యప, గర్గ, గౌతమ, శుక్ర, అత్రి, విష్ణు, సంవర్త, దక్ష, అంగిరస, శాతాతప, హారీత, యాజ్ఞవల్క్య, ఆపస్తంబ, శంఖ, లిఖితుల ధర్మ శాస్త్రాలను అన్నిటిని, కాత్యాయన, ప్రాచేతస ధర్మశాస్త్రాలనూ అభ్యసించినాను. మీరు చెప్పిన ఈధర్మశాస్త్ర విషయాలన్నీ నేటికీ నాకు జ్ఞాపకమున్నాయి.

**అస్మిన్మన్వంతరే ధర్మాః కృత త్రేతాదికే యుగే।**
**సర్వే ధర్మాః కృతే జాతాః సర్వే నష్టాః కలౌ యుగే ॥** 16
**చాతుర్వర్ణ్య సమాచారం కించిత్సాధారణం వద ।**
**చతుర్ణామపి వర్ణానాం కర్తవ్యం ధర్మకోవిదైః ॥** 17
**బ్రూహి ధర్మస్వరూపజ్ఞ సూక్ష్మం స్థూలం చ విస్తరాత్ ।**

తండ్రీ! ఈమన్వంతరంలోని కృత, త్రేత, ద్వాపరయుగాలలో ఉన్నధర్మాలన్నీ ఈ కలియుగంలో నశించిపోయినాయి. నీకు ధర్మస్వరూపము చక్కగా తెలియును. కావున చతుర్వర్ణములు, వారు అనుసరించాల్సిన సూక్ష్మ స్థూల ధర్మాలను విశదంగా మాకు చెప్పుమని వ్యాసుడు ప్రార్థించినాడు.

**వ్యాసవాక్యావసానేషు మునిముఖ్యః పరాశరః ॥** 18
**ధర్మస్య నిర్ణయం ప్రాహ సూక్ష్మం స్థూలం చ విస్తరాత్ ।**

**End of Preview.**

**Rest of the book can be read @**

**[http://kinige.com/kbook.php?id=1260](http://kinige.com/kbook.php?id=1260)**

* * *